అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 08 ఫిబ్రవరి 2026 | పేజీలు : 04




కళ్యాణదుర్గంలో గరికపాటి నరసింహారావు ప్రవచనా ప్రసంగ కార్యక్రమ దృశ్యాలు

## కుటుంబ విలువలు, సమాజం పట్ల బాధ్యతను ప్రసంగాల ద్వారా ప్రజల్లో నాటుతున్న మహానుభావుడు గరికపాటి

- కళ్యాణదుర్గంలో గరికపాటి ఆధ్యాత్మిక ప్రవచనాలకు వెల్లువెత్తిన జన ప్రవాహం
- ఎమ్మెల్యే, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గరికపాటికి ఘన సన్మానం

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

తెలుగు భాషపై, తెలుగు ప్రజలపై అపారమైన అభిమానంతో తన ప్రవచనాల ద్వారా సమాజాన్ని సన్మార్గంలో నడిపిస్తూ, కుటుంబ విలువలు, నైతిక బాధ్యతలు, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని ప్రజల్లో నాటుతున్న గొప్ప వ్యక్తి జ్ఞానసరస్వతి పుత్రుడు, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావుగారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రశంసించారు. కళ్యాణదుర్గం పట్టణంలో శ్రీ పట్టాభి రామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో నిర్వహించిన బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమానికి జనసంద్రం తరలివచ్చింది. ఈ కార్యక్రమానికి గరికపాటి నరసింహారావు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుహాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు భరతనాట్యం సహా పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు

మిగతా 4లో...

## నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడమే ప్రభుత్వ ప్రధాన రక్షణ అని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారంజిల్లాలో గృహనిర్మాణం, పట్టణ మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, అక్షర ఆంధ్ర కార్యక్రమం, రైతు బజార్లు, ఎన్జీటి ఆదేశాల అమలుపై జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఎన్జీటి ఆదేశాల మేరకు జిల్లాలో 100 శాతం డోర్‌టుడోర్ చెత్త సేకరణ, మూలస్థాయిలో వ్యర్థాల వేరు చేయడం, రోజువారీ శాస్త్రీయ ప్రాసెసింగ్ తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్యంపై ప్రజాభిప్రాయం ఆశించిన స్థాయిలో లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, క్యు ఆర్ కోడ్ ఆధారిత ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను విస్తృతంగా అమలు చేసి ప్రజల స్పందనను సేకరించాలని సూచించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛందుల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, 24 గంటల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మునిసిపాలిటీలో రైతు బజార్లను నెలాఖరులోపు కార్యాచరణలోకి తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో టిడ్కో కింద 4 యు ఎల్ బిలకు 4,176 ఇళ్ల మంజూరైనట్లు పేర్కొంటూ, లబ్ధిదారుల డేటాను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని, గృహ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అన్ని మునిసిపాలిటీల్లో వీధిదీపాలు, తాగునీరు, రహదారులు, పారిశుధ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, డీఈఈ (పబ్లిక్ హెల్త్ ఇంజినీర్), టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు




ప్రభుత్వ వైద్య కళాశాలలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ , అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం వైద్యం, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త**

అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలోని సెంట్రల్ హాల్‌లో శనివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ పైలాన్ కు మంత్రి, ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో ప్రారంభమైన కళాశాల తొలి బ్యాచ్‌ను స్మరించుకుంటూ, గత 25 ఏళ్లుగా వైద్య విద్యా రంగంలో కళాశాల అందిస్తున్న సేవలను ప్రశంసించారు. గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో, సమర్థులైన వైద్యులను తయారు చేయడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. అనేక మంది పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో సేవలందిస్తూ కళాశాల ప్రతిష్ఠను పెంచుతున్నారని అభినందించారు. వైద్య విద్యతో పాటు సేవాభావం కూడా సమాజానికి అందేలా ఈ కళాశాల భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితోనే 25 ఏళ్ల క్రితం అనంతపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటైందని ఆ తర్వాత ఆయన హయాంలోనే పీజీ సీట్లు కూడా వచ్చాయని పేర్కొన్నారు. . ఈ క్యాంపస్ సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా ఉండటం వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందని 25 ఏళ్ల పాటు దినదినాభివృద్ధి చెందుతూ అనేక అవార్డులు సాధించే విధంగా కళాశాల మారిందంటే.. ఇక్కడ పని చేసే ఎంతో మంది అధ్యాపకుల కృషి ఉందన్నారు. జిల్లాకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా తమ హయాంలోనే వచ్చిందన్నారు. ఇది పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించడం నిజంగా ఒక వరం అన్నారు. అయితే ఇప్పుడు ప్రభుత్వాసుపత్రిలో రోగుల సంఖ్య భారీగా పెరిగిందని.. 3 వేల మంది అవుట్ పేషేంట్లు, 13 వందల మంది ఇన్ పేషెంట్లు ఉన్నారన్నారు. అందుకే దీనిని 13 వందల పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలలో అధ్యాపకులు ఇతర స్టాఫ్ 441 మంది ఉండాల్సి ఉండగా308 మంది మాత్రమే ఉన్నారని ఇంకా 133మంది సిబ్బంది కొరత ఉందన్నారు. వీటిని భర్తీ చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే నిర్మాణం పూర్తి చేసుకున్న మహిళా హాస్టల్ ను ప్రారంభించడంతో పాటు నూతన ల్యాబ్ ను ఏర్పాటు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ శ్రీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా మల్లీశ్వరి ఇతర అధ్యాపకులు, వైద్యులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## రైతన్నకు భూమి హక్కు.. కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

- రైతుల భూములకు రాజముద్రతో రక్ష
- రావులచెరువులో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో స్పష్టం చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- ఇది రాజముద్ర లాంటి కచ్చితమైన ప్రభుత్వం.. పరిటాల శ్రీరామ్
- రైతుల ఆస్తులపై అనిశ్చితిని సృష్టించిన గత వైసిపి పాలన.. చిలకం మధుసూదన రెడ్డి



రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తున్న మంత్రి




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్, కార్యక్రమానికి హాజరైన ప్రజలు

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

రైతన్నకు భూముల హక్కు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. ధర్మవరం మండల పరిధిలోని రావులచెరువు గ్రామంలో మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ల ఆధ్వర్యంలో రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ..గత వైసిపి ప్రభుత్వ పాలనలో జగన్ చేసిన మోసాన్ని గ్రహించి రైతులు మహిళలు, తగిన గుణపాఠం చెప్పారన్నారు. రైతులకు వంశపారంపర్యంగా హక్కుగా , అనుభవంగా ఉన్న భూములపై మాజీ ముఖ్యమంత్రి జగన్ .. పెత్తనం ఎందుకో సమాధానం చెప్పాలన్నారు. వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రైతులకు పూర్తి న్యాయం చేకూర్చడమే "మీ భూమి – మీ హక్కు కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంచి ఉద్దేశంతో ప్రారంభమైన భూ సంస్కరణ కార్యక్రమాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేస్తుంటే, దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్‌లో గత వైఎస్సార్సీపీ పాలనలో అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 62 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా రైతులు తమ భూమి వివరాలను స్వయంగా పరిశీలించుకునే అవకాశం కలుగుతుందన్నారు. రావులచెరువు గ్రామంలో 7424.90 ఎకరాల విస్తీర్ణంలో 1848 మంది పట్టాదారులు ఉండగా, రీ–సర్వే అనంతరం గ్రామాన్ని 3712 లిశిలీలుగా సర్వే చేశామని చెప్పారు. ఈ ప్రక్రియలో 854 పట్టాదారు పాసుపుస్తకాలు సిద్ధమయ్యి, అందులో 851 ఎలాంటి లోపాలు లేకుండా జారీ అయ్యాయని తెలిపారు. మిగిలిన 3 పాసుపుస్తకాల్లో స్వల్ప సాంకేతిక లోపాలు ఉండగా, వాటిని త్వరలో సరిదిద్దుతామని, ఇంకా జారీ చేయాల్సిన 997 పాసుపుస్తకాలను 2026 మార్చిలో పంపిణీ చేస్తామని స్పష్టం మంత్రి చేశారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములకే ఎసరు పెట్టారన్నారు. రీసర్వే పేరుతో లేని సమస్యలు సృష్టించి.. ప్రజల్ని ఇబ్బంది పెట్టారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితమైన రీసర్వే చేసి.. చాలా ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించారన్నారు. మరోవైపు రాయలచెరువుకు ఇప్పటికే నీరందించేలా చేశామని.. ఇప్పుడు ఎర్రగుంటపల్లి, సంగాల చెరువులకు కూడా నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ చొరవ తీసుకుని చెరువులకు నీరు వచ్చేలా చూడాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ కచ్చితంగా నీరు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ, మీ భూమి – మీ హక్కు కార్యక్రమం రైతులకు నిజమైన న్యాయం చేకూర్చేలా, అత్యంత పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో మన ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రైతుల భూముల హక్కులను కాపాడడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రీసర్వేలో రైతుల భూముల్లో నాటే రాళ్లపై, రైతులకు ఇచ్చే పాసుపుస్తకాలపై కూడా తన ఫోటో వేయించుకొని వ్యక్తిగత ప్రచారానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేష్, ఎమ్మార్వో సురేష్, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతంకాటమయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, సంధి రెడ్డి శ్రీనివాస్, చిగిచెర్ల ఓబిరెడ్డి, వరిమడుగు చెన్నారెడ్డి, రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు మెరుగుపర్చాలి
ప్రకృతి వ్యవసాయం పై వివరాలు తెలుసుకున్న ఫ్రాన్స్ దేశస్తులు
4 >>

## పట్టాభి రాముడిని దర్శించుకున్న పద్మశ్రీ గరికపాటి, ఎమ్మెల్యే అమిలినేని

- పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు
- గరికపాటికి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేసిన ఎమ్మెల్యే



పట్టాభి రామస్వామి దేవాలయ ప్రాంగణంలో గరికపాటిని సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణం కోటలో వెలసిన అతిపురాతన దేవాలయం శ్రీ పట్టాభి రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల్లో ఆధ్యాత్మిక భావజాలాన్ని మరింత పెంపొందించాలనే ఉద్దేశ్యంతో కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో జ్ఞానస రస్వతి, శతావధాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నర్సింహారావు గారి ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ దేవినేని అవినాష్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పద్మశ్రీ గరికపాటి నర్సింహారావు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి ముందుగా శ్రీ పట్టాభి రామస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు గరికపాటి గారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పద్మశ్రీ గరికపాటి నర్సింహారావును పట్టు శాలువాతో ఆప్యాయంగా సత్కరించి, శ్రీ సీతారాముల స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసా దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణకై యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



బాల్యవివాహన నివారణ అవగాహన వాహనంను జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి (కలెక్టరేట్), ఫిబ్రవరి 07, ప్రభాతవార్త**

బాల్యవివాహాల నివారణకై ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. శనివారం సమత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై జిల్లా స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించడం కోసం రూపొందించిన బాల్య వివాహ విముక్తి రథంను జిల్లా కలెక్టర్ జిశ్యాం ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2030 సంవత్సరం నాటికి భారతదేశంలో బాల్యవివాహాలు జరగకుండా చేసి బాల్య వివాహ రహిత భారతదేశాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో సమత స్వచ్ఛంద సంస్థ ఈ ప్రచార రథము ద్వారా శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రచారం చేయడానికి సంకల్పించడం హర్షనీయం అన్నారు. భారత దేశంలో బాల్య వివాహాలు జరుగుతున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం 6 వ స్థానంలో ఉందనీ , వీటిని తగ్గించి బాల్య వివాహరహిత జిల్లాగా అందరం కలిసి రూపొం దించుకుందామని పిలుపు నిచ్చారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కు, పోలీసు 112 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని, అదేవిధంగా బాల్య వివాహాల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రత్యేకమైన రక్షణ యంత్రాంగాలు ఉన్నాయన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల మాట్లాడుతూ ఈ ప్రచార రథం సేవలను గ్రామస్థాయిలో అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ ప్రచార రథం ద్వారా ప్రజలందరూ అవగాహన పొంది బాల్యవివాహాలను నివారించి తద్వారా మాతా శిశు మరణాలను, టీనేజీ ప్రెగ్నెన్సీలను తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సువర్ణ, డీఎస్పీ ఇందిర, ప్రభుత్వ వైద్యాధికారిణి ఫైరోజ్ బేగం, వైద్య సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, సమత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు, సెక్రటరీ వెంకటేశులు, మనోహర్ నాయుడు, ఉమా శంకర్ రెడ్డి, సమత స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్లు సునీత, శారద, కళావతి పాల్గొన్నారు.

## ఉద్రిక్తతల నడుమ భూమి సర్వే

-భారీ పోలీసులతో 'రెవెన్యూ' హద్దులు ఏర్పాటు -'సెలవు'ల ముందు సర్వేపై సర్వత్రా అనుమానాలు..!
-కోర్టు ఆదేశాల మేరకే హద్దులు చూపించాం -తహశీల్దార్ మోహన్‌కుమార్




భారీ పోలీసు బందోబస్తు నడుమ సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

**అనంతపురం ఫిబ్రవరి7 ప్రభాతవార్త**

కోట్లాది రూపాయలు విలువ చేసే దాదాపు 7 ఎకరాల విలువైన స్థలాన్ని భారీ పోలీసు బందోబస్తు నడుమ రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు వేసిన సంఘటన అనంతపురం అర్బన్ పరిధిలోని రుద్రంపేట పంచాయతీలోని కక్కలపల్లి పొలం, వికలాంగుల కాలనీ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. ఈ స్థలంకు సంబంధించి కొలతలు వేయడానికి వెళ్లినపుడు ఏదేని ఉద్రిక్తతలు చోటుచేసుకుంటాయని ఊహించిన రెవెన్యూ అధికారులు పెద్ద ఎత్తున పోలీసులను వెంటబెట్టుకుని వెళ్లడం, కొలతలు వేయడం, అక్కడ కొందరు బాధితులు అడ్డువేస్తే వారిని స్టేషన్‌కు తరలించడం వంటి సంఘటనను చూస్తే పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. శని, ఆదివారాలు న్యాయస్థానాలకు సెలవు దినాలు వుండడం తెలిసిందే. బాధితులు ఎవరైనా కోర్టును ఆశ్రయించే ప్రమాదం వుందని భావించి, సెలవు దినాల్లో వ్యూహాత్మకంగా అధికారయంత్రాంగం వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటన్నది అంతుచిక్కని విషయం. ఈ తరుణంలో కొందరు బాధితులు హైకోర్టు నుంచి ఈనెల 6న స్టేటస్కో ఉత్తర్వులు వున్నాయని, వారి న్యాయవాది తరుపున నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే, పూర్తిస్థాయిలో ఉత్తర్వులు లేవని, ఉత్తర్వుల్లో సీలు లేదని చెప్పినట్లు బాధితులు పేర్కొంటున్నారు. జడ్జిమెంటు ఉత్తర్వులు వచ్చిన సీల్ వేసి పంపడానికి శని, ఆదివారాలు సెలవులు వున్నందున జాప్యం జరిగిందని చెప్పిన అధికారయంత్రాంగం పట్టించుకోలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేయడం కనిపించింది. వందేళ్ల నాటి నుంచి ఈ స్థలం వైపు కన్నెత్తిన వారు, నేడు నిర్మాణాలు చేసుకోవడంతో పాటు విక్రయాలు చేస్తున్న తరుణంలో ఈ విలువైన స్థలంకు తామే వారసులమంటూ రావడం ఏమిటని పలువురు బాధితులు ఏకరవుపెడుతున్నారు.

**తహశీల్దార్ వివరణ:**

ఈ సంఘటనపై అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ తహశీల్దార్ మోహన్ కుమార్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, సర్వే చేయాలని కోర్టు ఆదేశాల మేరకు సర్వే చేశామని, ఈ సర్వేకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా పోలీసుల సహకారంతో సర్వే చేసి హద్దులు చూపించామని పేర్కొ న్నారు. అర్బన్ పరిధిలోని కక్కలపల్లి పొలం సర్వే నెంబరు 99-1లో 6 ఎకరాల 82 సెంట్ల స్థలానికి హద్దులు చూపించామని, ఇందులో కొందరు శాశ్వత ఇళ్లు కూడా నిర్మించుకున్నారని తెలిపారు.

## నిరక్షరాస్యతను నిర్మూలించడమే లక్ష్యం

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త


మహిళలతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్, మెప్మా డి,ఎం,సి గంగులయ్య

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యతను నిర్మూలించడమే ప్రధాన లక్ష్యమని వింందరావ్పురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మెప్మా డీఎంసీ గంగులయ్య అన్నారు. శనివారం వింందరావ్పురం మున్సిపాలిటీ ఒకటవ వార్డు బిసి కాలనీలోనీ వయోజన విద్యా కేంద్రాన్ని సందర్శించి మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, గంగులయ్యలు మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి హిందూపురం మున్సిపాలిటీలో 9,000 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఈ మేరకు ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. మెప్మా సంస్థ ద్వారా వాలంటీర్లను నియమించి అభ్యాసకులను గుర్తించి వారికి బోధన అభ్యాస ప్రక్రియలో భాగంగా మెప్మా సంఘాల ద్వారా 9,000 మందిని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర ఆంధ్ర కోఆర్డినేటర్ హరిప్రసాద్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్,పి అయేషా తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల రైతులకు అందుబాటులో ఉండాలి..

**సిబ్బందిని హెచ్చరించిన డిడి.యస్. ఉమామహేశ్వర్ రెడ్డి..**

**డివిజన్ ఉప సంచాలకులు రైతు సేవ కేంద్రాలు తనిఖీ..**

శెట్టూరు, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త


రికార్డులను పరిశీలిస్తున్న డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్. యస్. ఉమామహేశ్వర్ రెడ్డి

వార్షిక తనిఖీల్లో భాగంగా మండల పరిధిలో ఉన్న యాటకల్లు, చిన్నంపల్లి గ్రామాలలో ఉన్న రైతు సేవ కేంద్రాలను శనివారం ఉరవ కొండ డివిజన్ఉప సంచాలకులు డాక్టర్. ఉమామహేశ్వర రెడ్డి వివరణాత్మక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పశువులు,గొర్రెమేకల, పాడి రైతులకు అందుబాటులో ఉండాలని వారి సమస్యలకు స్పందించి పశువులు గొర్రెమేకల యజమానులు నష్టపోకుండా చొరవ చూపాల్సిన బాధ్యత మీపై ఉందని ఎవరు నష్టపోయిన మీదే నిర్లక్ష్యమని సిబ్బందిని హెచ్చరించారు. అలాగేపశువులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా చికిత్సలు నిర్వహించి పాడి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు విహెచ్ఏ.లరోజూ వారి హాజరు పట్టిక తో సహ ఇంత వరకు చేసిన చికిత్సలు, పాడి రైతులకు అందించిన మందులరికార్డులను పరిశీలించారు.అనంతరం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక పశువైద్యశాలలో ఉన్న పలు రికార్డులను తనిఖీచేసి సిబ్బందికి పలు సలహా సూచనలను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏడి.డాక్టర్ నగలింగేశ్వర్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ప్రసాద్,సిబ్బంది ఆనంద్ మూర్తి, నిర్మల, సురేష్,రాదమ్మరేఖ, నవీన్ పాల్గొన్నారు.

## ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతులు ఇవ్వండి సార్

**మౌలిక సదుపాయాలు లేక నిర్మించుకోలేదు : లబ్ధిదారుల ఆవేదన**

కనేకల్లు ఫిబ్రవరి 07 ప్రభాతవార్త


లబ్ధిదారులతో మాట్లాడుతున్న తాసిల్దార్ బ్రహ్మయ్య

కనేకల్ మండల కేంద్రంలోని గతంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను రద్దు పరచినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. పట్టాలు పొందిన లబ్ధిదారులు స్థలాలు మాకే కేటాయించాలని ఇల్లు నిర్మించుకుంటామని తాసిల్దార్ బ్రహ్మయ్య దగ్గర మొరపెట్టుకున్నారు. సర్వే నెంబరు 40.41 లో దాదాపు 13 సంవత్సరాల క్రిత ప్రజలకు ఇల్లు నిర్మాణం కోసం స్థలాన్ని మంజూరు చేసి పట్టాలు పంపిణీ చేశారు. కానీ లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు నేటి వరకు రోడ్లు గాని కరెంట్ గాని నీరుగాని ఏవి మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన ఇల్లు నిర్మాణం చేపట్ట లేకపోయామని లబ్ధిదారులు తెలిపారు. శనివారం సర్వేనెంబర్ 4 0.41లో తాసిల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది సర్వే నిర్వహించారు. ఈ సర్వే నంబర్లు ఎవరు నిర్మాణాలు చేపట్టారు ఎవరు అర్హులుగా ఉన్నారు అనే దానిపై నివేదిక తయారుచేసి ప్లాట్లు స్థలాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ప్లాట్లు ఇచ్చారు కానీ ప్లాట్లు ఎక్కడున్నాయో సరిగా చూపియడం లేదని ముళ్ళ కంపచెట్లు ఉండడం వలన మరియు పోవడానికి రహదారులు సరిగా లేకపోవడం వలన నీటి సౌకర్యం లేనందున విద్యుత్ సౌకర్యం లేనందున గృహ నిర్మాణాలు మంజూరు కాకపోవడం వలన ఇలా అనేక కారణాల వలన మేము నిర్మాణాలు చేపట్టలేకపోయాము అన్నారు. మా పట్టా స్థలాలు మాకి ఇచ్చి ఇల్లు మంజూరు చేయాలి అని తాసిల్దార్ నీ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్ వీఆర్వో పవన్ కుమార్ రుద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

**- ఉత్సవాల నిర్వహణకు కమిటీల ఏర్పాటు**

**- లేపాక్షి ఆలయ ఛైర్మన్ కరణం రామానందన్**

లేపాక్షి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో ఈనెల 14 నుండి నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. శనివారం ఆలయంలో శివరాత్రిఉత్సవాలపై ఆలయ కార్యనిర్వహణఅధికారి నరసింహమూర్తిఆధ్వర్యంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామానందన్ మాట్లాడుతూ యువత ఉత్సవాల్లో ప్రధాన భూమిక పోషించాలన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అందుకు అవసరమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందన్నారు. జాగారం రోజున నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు స్థానిక కళాకారులకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఈనెల 12లోపు కళాకారులు సంబంధిత కమిటీకి తమ పేర్లను అందజేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రథోత్సవ కమిటీతో పాటు అన్ని కమిటీలను ఎంపిక చేశారు.


ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని

**పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది**

**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త


లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పేద ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతో విశాల హృదయంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు సహాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం ప్రజావేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 43 మంది బాధితులకు దాదాపు రూ. 32.60 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ నుంచి పంపే ప్రతి అర్హుల అప్లికేషన్‌ను వెనక్కి పంపకుండా ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేస్తున్న ఘనత పూర్తిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పేదలు, బాధితులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు.

## మురడి అంజన్నకు భక్తుల ప్రత్యేక పూజలు

డి.హిరెహళ్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



నమో ఆంజనేయ అంజనీపుత్ర వీరాంజనే య కాపాడు స్వామి అంటూ భక్తుల నోట ఆంజనేయ స్వామి నామస్మరణం మారు మోగింది. శనివారం డి.హిరెహళ్ మండలం మురడి గ్రామంకు భక్తులు మూలవిరాట్ ఆంజనేయస్వామి దర్శనార్థమై తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో మూలవిరాట్ ఆంజనేయస్వామి విగ్రహమును వేకువ జామునే శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చకులు ముందుగా స్వామివారి కి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాభిషేకం, ఆకుపూజ, కలశాలంకరణ, విశేషపుష్పాలంకరణ, స్వామివారికి మహా నివేదన, తదితర ఆర్జిత సేవలు పూజలతో పాటు కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకొని స్వామివారి సేవలో తరించారు.

## మిత్రుడిని హత్య చేసి... పెట్రోల్ పోసి తగలబెట్టాడు

**పోలీసుల అదుపులో నిందితుడు**

హిందూపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త


బావిలో కాలిపోయిన మృతదేహం

ఎన్నో ఏళ్లుగా తనతో స్నేహంగా ఉన్న ఆప్తమిత్రుడినే దారుణంగా చంపివేసిన సంఘటన హిందూపురంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నింకంపల్లి స్మశాన వాటిక సమీపంలో ఉన్న పాడుబడ్డ బావిలో సగం కాలిపోయి పడి ఉన్న మృతదేహం శనివారం లభ్యమైంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీస్ వర్గాలు తెలిపిన సమాచారం మేరకు.. స్థానిక హస్నాబాదుకు చెందిన సుహేబ్(28) అదే ప్రాంతానికి చెందిన ఉమర్(22) మరో మిత్రునితో కలిసి ఎప్పటిలాగానే మద్యం సేవించేందుకు ఈనెల రెండో తేదీ ఇంటి నుంచి వెళ్లారు. అదే రోజు అర్ధరాత్రి దాటాక నింకంపల్లి వద్ద శిథిలావస్థలో ఉన్న మంటపాల్లో మద్యం సేవించారు. తన వెంట తెచ్చుకున్న కత్తితో సుహేబ్ గొంతుపై ఉమర్ పొడిచి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆ తర్వాత శవాన్ని సమీపంలో ఉన్న బావిలో పడేసి పెట్రోల్ పోసి తగలబెట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మోడీ సైన్యంలోకి మేము సైతం

**బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సమక్షంలో**

**గోరంట్లలో 15 కుటుంబాలు చేరికలు**

గోరంట్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త


కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షులు

జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గోరంట్ల మండలం గుమ్మాయి గారి పల్లికి చెందిన సాయినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ సారధ్యంలో 15 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ జిల్లా రథసారథి గోరంట్ల మోహన్ శేఖర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలోకి జిల్లా అధ్యక్షులు కండువా వ్యక్తి ఆహ్వానించడం జరిగింది వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిపై ఆయన ప్రవేశపెట్టిన అనేక సంస్థలలో చూసి ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలో చేరుతుండడం చాలా సంతోషంగా ఉందని ఆయన కొనేయాలి పార్టీలకు చెరిన సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు శేఖర్ స్వామి ఆధ్వర్యంలో మేము పార్టీలకు చేరడం చాలా ఆనందంగా ఉందని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవకు మేము ఆయనకు మద్దతుగా ఉంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్ సీనియర్ నాయకులు కొండం రాజు, జిల్లా కోశాధికారి సురేంద్ర పుట్టపర్తి పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ మేదర శ్రీనివాసులుడి. రవీంద్ర రెడ్డి,నరసింహారెడ్డి, శంకర,రమేష్,నాగరాజు,గోవర్ధన్,ఈశ్వరప్ప,శంకర రెడ్డి పాల్గొన్నారు.


పార్టీలో చేరిన పలువురు.

## గ్రామీణ ఉపాధి హామీపై వికసిత దాడి

**- ఏపి వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయకార్యదర్శి గోవిందరెడ్డి**

చిలమత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త


కరపత్రాలను పంపిణీ చేసిన దృశ్యం

ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం కలిగించే విబిజి- రామ్ -జీ చట్టాన్ని వెంటనే రద్దు చేసి, పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిపిఐ, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, ఏపి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన మండలాల్లోని ఏపీఓ కార్యాలయాల ముందు నిర్వహించే ధర్నాలకు ఉపాధి కూలీలు, పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయకార్యదర్శి గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విబిజి- రాంజీ చట్టం అమలులోకి వస్తే గ్రామీణ కూలీలకు కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం క్రమంగా నిర్వీర్యంచేస్తోందని విమర్శించారు. కమ్యూనిస్టుపార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాల దీర్ఘకాల పోరాటాల ఫలితంగా 2004లో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వామపక్ష ఎంపిల కృషితో జాతీయ సలహా మండలిని ఏర్పాటు చేసి, ప్రజల సూచనలతో ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించారని గుర్తు చేశారు. అయితే అప్పట్లో బీజేపీ ఈ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రకు తెరలేపిందన్నారు. ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీకి కేటాయింపులు ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తున్నారన్నారు. పాత చట్టంలో 90 శాతం నిధులను కేంద్రం భరించేదని, కొత్త చట్టంలో అది 60 శాతానికి తగ్గుతుందని, మిగిలిన 40 శాతం భారం రాష్ట్రాలపై పడుతుందని పేర్కొన్నారు. ఇది వ్యవసాయ కార్మికులు, కూలీలకు తీవ్ర నష్టం చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కల్పించి వలసలు ఆపాలని, పని అడిగిన ప్రతి ఒక్కరికి 200 పనిదినాలు కల్పించాలని, రోజుకూలి 700 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ సదుపాయాలు, మజ్జిగ సరఫరా చేయాలని, చేసిన పనికి పేస్లిప్లు ఇవ్వాలని, పోస్టాఫీస్ ద్వారా వారంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని జరిగే ప్రదేశాల్లో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వడదెబ్బకు గురైన వారికి పూర్తి వైద్యం, కోలుకునే వరకు వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి పట్ల విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి..!

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త


కంటి పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కంటిపట్ల విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు డాక్టర్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధి లోని దర్శనముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మరియు గొట్లూరు హైస్కూల్, ఎలిమెంటరీస్కూల్‌నందు శనివారం విద్యార్థిని విద్యార్థులకు కంటిపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా వైద్యులు పుష్పలత ఆప్తమాలిక్ డాక్టర్ ఉరుకుందప్ప మాట్లాడుతూ విద్యార్థులు కట్టి చూపు పట్ల నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చికిత్స అనంతరం 7 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ ,హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు, ప్రధానఉపాధ్యాయులు జగన్నాథం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హమాలీలకు పని భద్రత కల్పించాలి


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

హమాలీలకు పని భద్రత చట్టం వర్తింపచేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, సివిల్ సప్లై హమాలి యూనియన్ కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక ఎఫ్‌సిఐ గోదాములో శనివారం ఈనెల 12న జరగనున్న సమ్మె పురస్కరించుకొని పోస్టర్లను విడుదల చేశారు. హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ అమలు చేయాలని, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజి, రఘుబాబు, రాము, కంబయ్య, ఆచారి, రమేష్, నవీన్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సంజీవరాయుడుని రథోత్సవం


రథాన్ని లాగుతున్న భక్తాదులు

బెలుగుప్ప, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండల పరిదిలో బూదిగుమ్మ, రామసాగ్రం లో శనివారం ఘనంగా సంజీవరాయుని రథోత్సవం గ్రామ ప్రజలు, పెద్దలు జరుపుకున్నారు. వేకువజామునే గంగపూజ, గోపూజ, శ్రీవారికి శుద్ధోదక పంచామృతాభిషేకాలు, అలంకరణ, కుంకుమార్చన, పుష్పరచన, శ్రీవారి దర్శనం, నివేదన, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం స్వామివారికి ప్రదోష కాల పూజ, శ్రీవారి పల్లకి సేవ, గరడ స్తంభం దీపారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తాదులు బూదిగుమ్మ రామసాగ్రంలో రథాన్ని లాగారు. వచ్చిన భక్తాదులందరికీ రాత్రిలో భోజన ఏర్పాట్లు చేశారని ఆలయ అధికారి బాబు, ఆలయ ధర్మకర్త ఎరిస్వామి, పూజారి నాగేశ్వరరావు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేసిన టిడిపి నేతలు

బెలుగుప్ప, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త


అద్దాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

మండల కేంద్రంలో శనివారం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ సునీల్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, డా.ప్రియాంక ఆధ్వర్యంలో నవంబర్‌లో 700 మందికి పరీక్షలు చేయగా ఆ పరీక్షల్లో 75 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.ప్రియాంక మాట్లాడుతూ.. ఆహారంలో ప్రోటీన్లు, విటమిన్లు ఉండే విధంగా చూసుకోవాలని, లైటింగ్ ఉన్నప్పుడు మాత్రమే చదవడం, సెల్‌ఫోన్ వాడకం తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దతిప్పయ్య, రాధకృష్ణ, ప్రధానోపాధ్యాయులు సరిత, వనిత, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 21వ తేదీ నుండి గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**- 24న పీఠాధిపతుల అడ్డపల్లకి సేవ, ఐరావత వాహనోత్సవం- 26న మహా రథోత్సవం, 27న లంకాదహన మహోత్సవం- పోస్టర్ల బుక్‌లెట్ల ఆవిష్కరణలో పీఠాధిపతి, ఉత్తరాధికారి, సహాయ కమీషనర్**


చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు, బుక్‌లెట్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో కొలువైన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ మాసం ఈనెల 21వ తేదీ పంచమి శనివారం నుండి 28వ తేదీ ద్వాదశి శనివారం వరకు జరుగనున్నాయి. పట్టణంలోని స్థానిక గవిమఠ సంస్థానంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి, ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ జి.మల్లికార్జున ప్రసాద్ కూటమికి చెందిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, వీరశైవ సమాజం పెద్దలు, భక్తులతో కలిసి బ్రహ్మోత్సవాలు పోస్టర్లు, బుక్‌లెట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 21న శనివారం పంచమి కంకణధారణము, 22న ఆదివారం షష్ఠి నాగాభరణ ఉత్సవం, 23న సోమవారం సప్తమి నెమలి వాహనోత్సవం, 24న మంగళవారం అష్టమి పీఠాధిపతి చెన్నబసవరాజేంద్రస్వామి అడ్డపల్లకీ ఉత్సవం, రాత్రి ఐరావత వాహనోత్సవం, 25న బుధవారం నవమి మహాగణారాధన, రాత్రి బసవేశ్వర వాహనోత్సవం, 26న గురువారం దశమి సాయంత్రం మహా రథోత్సవం, అనంతరం అమ్మ తొలిదైవం సాంస్కృతిక స్వచ్ఛంధ సంస్థ పోలీస్ కమ్యూనికేషన్స్ ఎస్ఐ పాటిల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. 27న శుక్రవారం ఏకాదశి సాయంత్రం కనకదాసు కురుబ సంఘం ఆధ్వర్యంలో గురువయ్యలకు పాలు తాపే కార్యక్రమం, రాత్రి లంకాదహనము, అనంతరం సరస్వతి నాట్య కళామండలిచే సత్యహరిశ్చంద్ర నాటకము, 28న శనివారం ద్వాదశి అశ్వవాహనం, వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పాటిల్ రాజశేఖర్, కూటమి నాయకులు ఎన్.విజయభాస్కర్, గౌతమ్‌కుమార్, మాదినేని లక్ష్మీనారాయణ, మోపిడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, యేళ్ల తిమ్మప్ప, పి.రాజేష్, యర్రగుంట్ల వెంకటేష్, చాబాల ఎర్రిస్వామి, పి.నిరంజన్‌గౌడ్, ఎం.వరప్రసాద్, బోయ సుంకన్న, శ్రీనివాసులు, పాల గోవిందు, బళ్లారి జమీల్, శంకర సుదర్శన్, పల్లా నరసింహులు, బీరే శేఖర్, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా ఆర్ఎంపీ/ పీఎంపీ క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు

**ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యం నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:


జిల్లాస్థాయిగా వివిధ డివిజన్ల లో తనిఖీలు నిర్వహిస్తున్న తహసీల్దారులు

జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జిల్లాలో పనిచేస్తున్న ఆర్డీవోలు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, జిల్లా ఆసుపత్రి సమన్వయ అధికారి, ఉప పోలీసు అధికారులు, తహసీల్దార్లు, వైద్యాధికారులు మరియు స్టేషన్ హౌస్ అధికారులతో శనివారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలోని ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టేందుకు ప్రతి మండలంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, మండల తహసీల్దార్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ సభ్యులుగా జాయింట్ యాక్షన్ కమిటీలు (జేఏసీ) ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను నిర్వహిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలు అనవసరంగా యాంటిబయోటిక్స్, ఇంజెక్షన్లు, సెలైన్ బాటిళ్లు ఉపయోగించినట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జేఏసీ కమిటీలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి.తనిఖీల వివరాలు ప్రకారంపుట్టపర్తి డివిజన్‌లో 43 ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా సంబంధిత వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.కదిరి డివిజన్‌లో 26 ఆర్ఎంపీ/పీఎంపీ క్లినిక్‌లు తనిఖీ చేయగా, అందులో 20 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు.ధర్మవరం డివిజన్‌లో 26 క్లినిక్‌లు తనిఖీ చేయగా, 5 షోకాజ్ నోటీసులు జారీ చేశారు.పెనుకొండ డివిజన్‌లో 23 ఆర్ఎంపీ/పీఎంపీ క్లినిక్‌లు తనిఖీ చేయగా, 4 షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 118 ఆర్ఎంపీ/పీఎంపీ క్లినిక్‌లు తనిఖీ చేయబడగా, వాటిలో 72 షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇంకా జిల్లావ్యాప్తంగా తనిఖీలు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.పలు క్లినిక్‌లలో అనధికారంగా యాంటిబయోటిక్స్, ఐవి ఫ్లూయిడ్స్, శస్త్రచికిత్స కిట్లు, స్యూచర్లు మరియు ఇతర వైద్య సామగ్రి వినియోగిస్తున్నట్లు గుర్తించారు.నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన ఆర్ఎంపీ/పీఎంపీలకు జిల్లా స్థాయి జేఏసీల ద్వారా కఠిన హెచ్చరికలతో షోకాజ్ నోటీసులు జారీ చేశారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉల్లంఘనలు పునరావృతమైతే తదుపరి తనిఖీల్లో సంబంధిత క్లినిక్‌లను శాశ్వతంగా సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అనధికార వైద్య విధానాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు.

## లబ్ధిదారులకు భీమ చెక్కులు పంపిణీ

కంబదూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న బ్యాంక్ సిబ్బంది

కంబదూరు మండలం నూతిమడుగు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందు నలుగురు భీమ లబ్ధిదారులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి సురక్ష బీమా యోజన పథకం కింద ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున 8 లక్షల రూపాయిల చెక్కులను బ్యాంక్ మేనేజర్ దుష్యంత్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకానికి ప్రీమియం రూ.436 చెల్లించినవారు అర్హులు అవుతారని బ్యాంక్ అధికారులు తెలిపారు. కావున అర్హులైన వారు దీవెనలు చెల్లించి బీమా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్, రవితేజ, వెంకట తేజ ప్రదీప్ పవన్ సిబ్బంది పాల్గొన్నారు.

03ATP07_03ATP07.qxd 07-02-2026 PM 10:30 Page 1



## కష్టంతో కాదు... ఇష్టంతో చదవండి

**- పదో తరగతి విద్యార్థులకు డీడీ సూచన**




కార్యక్రమంలో మాట్లాడుతున్న బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి విద్యార్థులకు సూచించారు. శనివారంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో అనంతపురం డివిజన్ పరిధిలోని బీసీ హాస్టల్స్ పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... మార్చి 16వ తేదీ నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని, అందువలన సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా తమలాంటి పరిస్థితి తమ పిల్లలకు రాకూడదని మీ తల్లిదండ్రులు మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్నారన్నారు. అందువలన మీరు బాగా చదువుకొని, పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లిదండ్రులకు, మీ టీచర్లకు, మీ పాఠశాలకు, మీ హాస్టల్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిని, వార్డెన్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణి ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తుల క్షుద్రపూజలు

**- కారులోవచ్చారు..నిమ్మకాయలు.. తెల్లఆవాలు.. కుంకుమ..వేసి పరార్..**

**శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే ఇంటి ముందు నిమ్మకాలు వేసిన దృశ్యం

జిల్లా కేంద్రంలో కలకలం రేపిన ఒక సంఘటన వెలుగులోకి వచ్చింది. అరవింద్ నగర్‌లోని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాసం వద్ద గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు క్షుద్ర పూజలకు పాల్పడ్డ ఘటన రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం ఉదయమే 9 గంటల ప్రాంతంలో కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యే ఇంతి వద్దకు చేరుకుని నిమ్మ కాయలు, తెల్ల ఆవాలు ఇంటి కిటికీ వద్దకు విసిరి వేగంగా పరారైనట్లు సమాచారం. ఈ సంఘటనను గమని స్తున్న అక్కడి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అనుచరులు వారిని పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారు అప్పటికే వారు తెచ్చిన కారులో పరారయ్యారు. ఈ సంఘటనపై ఎమ్మెల్యే గన్‌మెన్‌తోపాటు ముగ్గురు అనుచరులు, రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన టూ టౌన్ సిఐ శ్రీకాంత్ ప్రాథమిక విచారణలో సిసి పుటేజీ ఆధారంగా షిఫ్ట్ కారులో వచ్చి వెళ్లిన వారి కదలికలను పోలీసులు పరిశీలించారు. అయితే ఘటనకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యేకు సమీప బంధువులు అయ్యే అవకాశం ఉందని, గన్‌మెన్, అనుచరులకు తెలియజేసినట్లు సమాచారం. మరోవైపు ఆ ఘటనలో ఉపయోగించి షిఫ్ట్‌కారు విషయమై కీలక అంశాలు బయటకు వచ్చాయని, ఆ కారు ప్రస్తుతం వాడుతున్న వ్యక్తిపై కాకుండా గతంలో అమ్మిన పాత ఓనర్‌పైనే రిజిస్ట్రేషన్ ఉండటంతో ఆ కారును ఎక్కడి నుంచి ఎవరి ద్వారా తీసుకొచ్చారు అన్న అంశంపై లోతైన విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. సం ఘటన స్థలంలో లభించిన తెల్లఆవాలు, నిమ్మకాయలు, షిఫ్ట్‌కారు ఫోటోలు, సిసి పుటేజీ అనుమానితుల వివరాలు పోలీసులకు అందజేసినట్లు సమాచారం. ఈ ఘటన వెనుక రాజకీయ కోణమా, వ్యక్తిగత విబేదాలా భయభ్రాంతులకు గురి చేయాలన్న ఉద్దేశమా అన్న పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టిఐ కమిషనర్ గాజుల ఆదెన్నకు శుభాకాంక్షలు తెలిపిన దండు

**శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



గాజుల ఆదెన్నకు పూల బొకేను అందిస్తున్న దండు శ్రీనివాసులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, చిన్న జలాలపురం టిడిపి యూత్‌నాయకుడు సుధాకర్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థినీలకు కంటి అద్దాలు పంపిణీ



కెజిబివి విద్యార్థినీలతో వైద్య సిబ్బంది

**శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

గత సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దృష్టి సంబంధ సమస్యలను గుర్తించడం కోసం నిర్వహించిన స్క్రీనింగ్‌లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మంజూరు అయిన కంటి అద్దాలను శనివారం పంపిణీ చేసినట్లు తరిమెల వైద్యాధికారి డా. శంకర్‌నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో 27 మంది శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13 మందికి, సి.బండమీదపల్లిలో ఆరు మంది విద్యార్థినీలకు కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఫిబ్రవరి 17వ తేది నిర్వహించే నుళి పురుగుల నివారణ కోసం ఆల్‌బెండజోల్ మాత్రలపై విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. శంకర్‌నాయక్‌తోపాటు మండల విద్యాధికారి-2 శివ ప్రసాద్, కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి, శింగనమల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జున, బండమీదపల్లి హెచ్‌ఎం శోభరాణి, వైద్య సిబ్బంది సిహెచ్‌ఓ గంగాధర్, ఎంపిహెచ్‌ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, హరిప్రసాద్, దివ్యభారతి, అప్సర్‌భాను, రమణయ్య, తస్లీం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

విద్యాహక్కు చట్టం-2009 ఉచిత నిర్బంధ హక్కు చట్టం సెక్షన్ 12(1) సి ప్రకారం 2026-27 విద్యా సంవత్సరమునకుగాను అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో (ఐబి/సిబిఎస్‌ఈ/ఐసిఎస్‌ఈ/స్టేట్ సిలబస్) అమలు చేస్తున్న పాఠశాలలో 1వ తరగతిలో 25 శాతం సీట్లను ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల పిల్లలకు జిల్లాలోని వారి నివాస సమీప ప్రాంతంలో అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో సీట్లను కేటాయించి ప్రవేశము కల్పించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం.ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నియోజకవర్గ పరిధిలోని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన 18,60,487 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు కష్ట కాలంలో అండగా నిలుస్తోందని అన్నారు.

అర్జీల స్వీకరణ : అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పలు సమస్యలపై విచ్చేసినప్రజల నుంచి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని లబ్దిదారులకు తెలిపారు. కొందరి సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు.

## చిగిచెర్ల ముత్యాలప్పకి డాక్టరేట్ ప్రధానం

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో**



చిగిచెర్ల ముత్యాలప్ప

స్థానిక శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాలలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న ముత్యాలప్పకి ఎపిజె అబ్దుల్ కలాం యూనివర్సిటీ, ఇండోర్ వారు ఎడ్యుకేషన్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ ప్రధానం చేశారు. ముత్యాలప్ప సెకండరీ స్కూల్ విద్యార్థుల ఇంటెలిజెన్స్ వ్యక్తిత్వం, సాధనపై అధ్యయనం అనే అంశం మీద సమర్పించిన థీసిస్‌కి యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ముత్యాలప్ప మాట్లాడుతూ.. ప్రస్తుత సెకండరీ స్కూల్ విద్యార్థుల ఇంటెలిజెన్స్ వ్యక్తిత్వం, సాధనపై అధ్యయనం చేయడం వలన విద్యార్థుల యొక్క మేధస్సును వెలికితీయడం జరుగుతుంది. అలాగే తాను ప్రతిపాదించిన ఇంటెలిజెన్స్ వ్యక్తిత్వం, సాధనపై విద్యార్థుల అభ్యున్నతి పై ప్రభావం చూపుతుంది. ఈ సందర్భంగా ముత్యాలప్పకి శ్రీ బాలాజీ విద్యా సంస్థల, చైర్మన్ డా.పల్లె కిషోర్, కరస్పాండెంట్ డా.పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, స్పెషల్ ఆఫీసర్, డా.టీ.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి కే.శ్రీకాంత్ రెడ్డి, అసోసియేట్ డీన్, శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, డా.బి.రవీంద్రనాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ముత్యాలప్ప తన పరిశోధన గ్రంథం సమర్పించడంలో సహకారం అందించిన కళాశాల యాజమాన్యానికి, కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**-రెండో రోజు క్రీడలు ఉత్సాహంగా కొనసాగింపు**



పోలీస్‌క్రీడా పోటీలు నిర్వహిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో భాగంగా రెండో రోజు వివిధ క్రీడలు, ఆటలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో క్రీడా పోటీలు రెండో రోజు క్రీడలు నిర్వహించారు. 5 కిలోమీటర్ల ఓపెన్ రన్, 400 మీటర్ల రిలే (పురుషులు, మహిళలు), 200 మీటర్ల పరుగులు (పురుషులు, మహిళలు), డిస్కస్ త్రో (పురుషులు, మహిళలు), జావెలిన్ త్రో (మహిళలు), హైజంప్ (పురుషులు, మహిళలు), వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, యోగా, క్రికెట్, ఈ పోటీల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్రీడాస్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ క్రీడా కార్యక్రమాలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ, పరస్పర స్నేహాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలుస్తున్నాయని, జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురు సి.ఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## కాంపిటీషన్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ త్రో ఇగ్నో ప్రోగ్రామ్స్ అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

స్థానిక ఎస్వి డిగ్రీ కళాశాలలో ఇగ్నో అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం కాంపిటీషన్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ త్రో ఇగ్నో ప్రోగ్రామ్స్ అను అంశంపై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్‌బాబు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రీయ విశ్వవిద్యాలయం కావడంతో దూర విద్య ద్వారా నాణ్యతగల విద్యను పొందాలనుకునే విద్యార్థులు ఎక్కువ శాతం మంది ఇగ్నో అందిస్తున్న వివిధ కోర్సులలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు.

## యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో సైన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ బలోపేతంలో ఎఐ ప్రాధాన్యత

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు ఐఐసీ విభాగం, కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో శనివారం శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి రంగంలో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డా.పి.చిత్రలింగప్ప, అసోసియేట్ ప్రొఫెసర్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి యస్.ఆర్.ఐ.టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డేటా విశ్లేషణ, పరిశోధన వేగవంతం, ఖచ్చితమైన నిర్ణయాల సాధనలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల అధ్యయనం, ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు, పరిశ్రమలలో ఆటోమేషన్ వంటి రంగాలలో కూడా కృత్రిమ మేధస్సు మానవ జీవితాన్ని సులభతరం చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్.ఐఐసీ విభాగం కన్వీనర్ డా. యస్.రిజ్వానా బేగం కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు రాజేష్,గయాజ్ ఉద్దీన్,చంద్ర శేఖర్, సుదర్శన్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిరికిపంద చర్యలకు పాల్పడవద్దు





బీర తోటలో పైపులు ధ్వంసం చేసి, పంటను నాశనం చేసిన దృశ్యాలు

**రాప్తాడు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

రాప్తాడు మండలం బొమ్మేపర్తి గ్రామ పరిధిలోని బీర తోటలో కొందరు దుండగులు ఉద్దేశపూర్వకంగా పైపులు ధ్వంసం చేసి పంటను నాశనం చేసిన ఘటనపై సీఐ శ్రీహర్ష తీవ్రంగా స్పందించారు. భూమి సమస్యలు ఉంటే చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలి తప్ప, ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. గ్రామానికి చెందిన ఎ.రేణుకమ్మ వ్యవసాయ పొలంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బీర తోటలోని పైపులను పగలగొట్టడంతో పాటు పంటను కాళ్లతో తొక్కి నాశనం చేశారు. శనివారం ఉదయం తోటకు వెళ్లిన బాధితులు ఈ విషయాన్ని గుర్తించి వెంటనే రాప్తాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీహర్షకు సమాచారం అందించారు. సీఐ తన పోలీసు బృందంతో గ్రామానికి చేరుకుని ధ్వంసం చేసిన పైపులు, పంటను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఇలాంటి చర్యల వల్ల రైతులు అవమానానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు మాట్లాడుతూ.. తమ రెండు కుటుంబాల మధ్య భూమి భాగ పరిష్కారం విషయంలో కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయని, ఈ భూ సమస్య కోర్టులో కూడా నడుస్తోందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి దొక్కా ప్రభాకర్, దొక్కా అంజన్‌కుమార్ ఉద్దేశపూర్వకంగానే పైపులు పగలగొట్టి పంటను నాశనం చేశారని ఆరోపించారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దుచేయాలి




నిరసన వ్యక్తంచేస్తున్న నాయకులు

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

మనవ్యవసాయాన్ని దెబ్బతీసి రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని మన వ్యవసాయాన్ని కాపాడాలని రైతాంగాన్ని రక్షించాలని డిమాండ్‌చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామంలో పాడి రైతులు, మొక్కజొన్న, రైతులు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయుడు, పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డ, సహాయ కార్యదర్శి కుళ్ళాయప్ప, మండల కార్యదర్శి రెడ్డిపల్లి శ్రీనివాసులు, అధ్యక్షులు వెంకట కొండ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏక పక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకుందని విమర్శించారు. ఈ అగ్రిమెంటన అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు, కూరగాయలు తదితిర పంటలు పాలు, పాల పధార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్దఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయని ఆందోళన వ్యక్తంచేశారు. మన దేశంలోకి వచ్చే వస్తువుల పై ఎలాంటి పన్ను ఉండదన్నారు. మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల పైన 18 శాతం పన్నులు అమెరికా విధిస్తుందన్నారు. దీనివల్ల మన ఎగుమతులు నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, రైతులు నారాయణస్వామి, మధు, కొర్రపాడు నారాయణస్వామి, ఉప సర్పంచు జయరాంరెడ్డి, చిన్న ఆంజనేయులు, రమణ, వెంకటేష్, సుబ్బరాయుడు, రాముడు తదితిరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి

**- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**



వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న కసనూరు రఘునాథరెడ్డి

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఇటీవల వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన కసనూరు రఘునాథరెడ్డి శనివారం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. తన నియామకానికి సహకరించినందుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర సిఈసి సభ్యులు మీసాల రంగన్న, రాష్ట్ర కార్యదర్శి గౌస్‌బేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, కార్పోరేటర్లు చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, నాయకులు గువ్వల రాజేష్‌రెడ్డి, గోగుళరాధకృష్ణ, వడ్డే రామచంద్ర, పూలకుంట కృష్ణరెడ్డి, కెఎల్.దేవి, నారాయణరెడ్డి, నిమ్మలనాగరాజు, అనిల్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## సేంద్రీయ జీవన ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు

**శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న కెవికె శాస్త్రవేత్త డా.జి.శశికళ

సేంద్రీయ జీవన ఎరువులు, రసాయనిక ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు గత పది రోజుల నుంచి కృషి విజ్ఞాన కేంద్రం, దత్త గ్రామాల్లో కెవికె శాస్త్ర వేత్త డా. జి. శశికళ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె రైతులతో మాట్లాడుతూ.. రసాయనిక ఎరువులతోపాటు సేంద్రీయ ఎరువులు, జీవ ఎరువులను ఉపయోగించడం వల్ల నేల సారవంతం అవుతుందన్నారు. నేల కాలుష్యం తగ్గుతుందన్నారు.

పంట కోసిన తర్వాత మిగిలి పోయిన కాండాలను మట్టిలో కలియదున్నడం వల్ల నేల నాణ్యతను మెరుగు పర్చడానికి సాయ పడుతుందన్నారు. రసాయ, ఎరువులతోపాటు పచ్చిరొట్టె ఎరువులు, సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువుల వినియోగం విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఈఓ ఉమాదేవి, రైతులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించాలి

**- జయంతి ఉత్సవాలకు రూ.కోటి ఇవ్వాలి**

**- ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ చక్రి నాయక్**




సమావేశంలో మాట్లాడుతున్న బంజారా నాయకులు

**అనంతపురం వైద్యం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

సేవాలాల్ జయంతిని రాష్ట్ర పండుగ గుర్తించి సెలవు దినముగా పరిగణించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ చక్రి నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏఐబిఎస్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ప్రపంచంలో ఉన్న బంజారాల ఆరాధ్య దైవం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంజారాలో ఆరాధ్య దైవాన్ని కొలుస్తుంటారని, సేవాలాల్ జయంతి రోజున రాష్ట్రంలో ఉన్న మహా మహుల జన్మదినాన్ని ఏ విధంగా అయితే స్టేట్ ఫెస్టివల్ గా పరిగణిస్తున్నారో అదేవిధంగా సేవాలాల్ జయంతి రోజున కూడా రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని వారు కోరారు. గుత్తి మండలం, సేవాఘడ్ నందు నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు దేశ నలుమూలల నుంచి బంజారాలో పెద్ద ఎత్తున తరలి వస్తుంటారని, భక్తుల సౌకర్యార్థం కార్యక్రమాలను నిర్వహించడానికి అధిక నిధులు అవసరం అవుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఇచ్చే లాగానే ఈ ఏడాది కూడా 50 లక్షల రూపాయలు సేవాగడ్ అభివృద్ధికి మంజూరు చేసిందని తెలియపరుస్తూ టిడిపి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఆ డబ్బులు సరిపోవు కావున 50 లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలు పెంచి నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ 13,14,15 తేదీల్లో సేవాగడ్ లో నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలకు బంజారాలో పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ సేవగడ్ నందు భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు నాయక్, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎల్ఐసి రాముల నాయక్ పాల్గొన్నారు.

## బీసీ సింహ గర్జన గోడ పోస్టర్ ఆవిష్కరణ

**- మహాసభకు భారీగా తరలి రావాలి రామ్మోహన్ యాదవ్**




గోడ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు బీసీ సింహ గర్జన గోడ పోస్టర్ను బీసీవై పార్టీ పీ ఏ సి కమిటీ సభ్యులు పాల రమేష్ యాదవ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జిట్టా రామ్మోహన్, బెస్త పవన్ కుమార్, వరప్రసాద్, రాష్ట్ర విద్యార్థి కమిటీ సురేష్ యాదవ్, సోషల్ మీడియా కమిటీ యశ్వంత్, నియోజకవర్గ కన్వీనర్ దాకా రాజు, మంజునాథ్ రెడ్డి బీసీ సింహ గర్జనకు మద్దతు తెలిపిన ఎస్సీ జన సంఘం అధ్యక్షులు దాసుగానిపల్లి కుల్లాయప్ప, బీసీ సంఘం సగర పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పుడున్న ప్రస్తుత రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకు గా మాత్రమేఉపయోగించుకుంటూ రాజకీయంగా అనుగతొక్కుతున్నారని, పదవులలో అగ్రవర్ణాలకు మాత్రమే కేటాయించి, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా బీసీలకు రాజధాని లో 1000 ఎకరాల భూమిని కేటాయించాలని, బీసీల కుల గణన సమగ్రంగా చేపట్టాలని, బీసీ రక్షణ చట్టం అమలు పరచాలని, బీసీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని, విద్యా, ఉద్యోగాలు ,స్థానిక సంస్థలు, చట్ట సభల్లో బీసీలకు 44 రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతో ఈ నెల 22వ తేదీ విజయవాడ లో గుంటూరు హైవేలో నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పూలే అంబేద్కర్ కర్పూరి ప్రాంగణం లో భారీగా బీసీ సింహ గర్జన కార్యక్రమం జరుగుతుందని దీనిని అందరూ బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పరిశీలన

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి 07 ప్రభాతవార్త**



యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీలో జరుగు తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఎంపీడీఓదివాకర్, పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే గురించి సచివాలయ సిబ్బందితో ఆరాతీశారు. సర్వేలో కుటుంబంలోని వారి వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎంపీడీఓ సూచించారు. ఒక్క సర్వే నిర్వహించడానికి ఎంత సమయం పడుతుందని ఎంపీడీఓ తెలుసుకున్నారు. ఒక సచివాలయ ఉద్యోగి రోజుకు 10 గృహాలను సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎస్ఓ నాగవేణి

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని నాలుగవ సచివాలయం పరిదిలో కస్తూరిబా బాలికల విద్యాలయం (కేజీబీవి) నందు శనివారం ఆప్తాలిక్ అసిస్టెంట్ హరిప్రసాద్, కేజీబీవి ప్రిన్సిపాల్ నాగవేణి ఆధ్వర్యంలో విద్యార్థులకు జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా గుర్తించినటువంటి 38 మంది బాలికలకు ఉచితంగా కంటిఅద్దాలను పంపిణీచేయడం జరిగింది. ఈ సందర్భంగ హరిప్రసాద్ మాట్లడుతూ గత అక్టోబర్ 18న విద్యార్థులకు కంటిపరీక్షలు నిర్వహించి అందులో దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించి వారికి అందత్వ నివారణ సంస్థ ద్వారా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ్య, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ జయంతి, సచివాలయం మహిళా ఆరోగ్యకార్యకర్త లక్ష్మి, ఆశా కార్యకర్త ప్రసన్న, టీచ్చర్లు విద్యార్థులు తదితిరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

## - ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, కాలవ శ్రీనివాసులు




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల 42వ వార్షికోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు వ్యసనాల జోలికి వెళ్లకుండా కష్టపడి చదువుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా అనేక కంపెనీలను తీసుకొస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని గుర్తు చేశారు. స్ఫూర్తినిచ్చే వ్యక్తులను కళాశాలకు తీసుకొచ్చి వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకునేలా వారి సెమినార్లు పెట్టించాలని సూచించారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైతిక విలువలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థులదేనని వారు పేర్కొన్నారు. అనంతరం ముఖ్యఅతిథులను కళాశాల యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్, చైర్మన్ డిఏ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కే.రంగయ్య, ట్రెజరర్ బండారు అశ్వత్థమ్మ, ఈసీ మెంబర్ ఎంసీ బాలయ్య, వెంకటేష్‌బాబు, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై వివరాలు తెలుసుకున్న ఫ్రాన్స్ దేశస్తులు

## ఫ్రాన్స్ దేశస్తులను ఎద్దులపై ఊరేగించిన గ్రామస్తులు



ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించి వివరాలు సేకరిస్తున్న ఫ్రాన్స్ దేశస్తులు



ఎద్దుల బండిపై ఫ్రాన్స్ దేశస్తులను ఊరేగిస్తున్న గంటాపురం గ్రామస్తులు

**బత్తలపల్లి, జనవరి 7 ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయం సాగు విధానం చాలా బాగుందని ఫ్రాన్స్ దేశస్తులు కొనియాడారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పంటలను ఇంటర్నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ నుంచి ఫ్రాన్కు చెందిన సీనియర్ ఏకనామిస్ట్ డాక్టర్. బ్రునో దోరియన్, పీహెచ్ పరిశోధకురాలు మిస్. క్యారీ లేపార్లు ప్రకృతి వ్యవసాయంపై సెమీడైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించారు. అంతర్జాతీయ పరిశోధక బృందం సీట్ అండ్ ఈఓ లక్ష్మానాయక్, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో గంటాపురం గ్రామాన్ని సందర్శించారు. ప్రకృతి వ్యవసాయంపై సెమీడైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించే ఉద్దేశంతో ఈ పర్యటన జరిగింది. ముందుగా సీఆర్పీలతో ఏటిఎం వెూడల్, ఏగ్రేడ్ మోడల్, సీఎండీఎస్ మోడల్స్ చూడటం జరిగింది. ఏటిఎం మోడల్లో ఏయే రకాల పంటలు ఉన్నాయో పరిశీలించారు. చాంపియన్ రైతులు, నూతనంగా ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులు, రసాయన వ్యవసాయం చేస్తున్న రైతులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అంతుకు ముందు ఫ్రాన్స్ దేశస్తులు గ్రామంలోకి రాగానే గ్రామస్తులు. ప్రత్యేకంగా ఆలంకరించిన ఎద్దుల బండిపై ఊరేగించారు. అనంతరం గ్రామంలోని ప్రముఖ దేవాలయమైన శ్రీగురజాల అప్పస్వామి దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్వైఎస్ఎస్ సిబ్బంది. మాస్టర్ ట్రైనర్ హరికుమార్, డివిజన్ ఇన్చార్జ్ గంగమ్మ, ఎల్1 నరసింహులు, ఎలేవై పార్వతి, ఎన్ఎస్ఐలు, ఎల్లు, ఎంఎంఎల్ఎస్లు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీవీకేకే ఐటీ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆటోక్యాడ్ స్టాడ్ ప్రోపై వారం రోజుల శిక్షణ



ట్రైనింగ్ పొందిన విద్యార్థులతో పివికేకే ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి తదితరులు

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కార్పొరేట్ రెడినెస్ ట్రైనింగ్ సెల్, ఏపీఎస్సీడీసీ సహకారంతో విద్యార్థులకు ఆటోక్యాడ్, స్టాడ్ ప్రో సాఫ్ట్‌వేర్‌లపై వారం రోజుల సాంకేతిక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి నుండి శనివారం వరకు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు తెలియజేశారు. ఈ శిక్షణకు ప్రసన్న కుమార్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని, భవనాల ప్రణాళిక, నిర్మాణ విధానాలు, డిజైన్, నిర్మాణాల విశ్లేషణ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. ఈ శిక్షణ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు వారి ప్రణాళికా నైపుణ్యాలను మెరుగుపరిచిందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు శిక్షణలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఇలాంటి సాంకేతిక శిక్షణలు విద్యార్థుల వృత్తి జీవితానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ డా.కిషోర్ పల్లె మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా, ఆటోక్యాడ్, స్టాడ్ ప్రో వంటి ఆధునిక సాఫ్ట్‌వేర్‌లపై ప్రావీణ్యం సాధించాలి. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థులను పరిశ్రమలకు సిద్ధంగా తీర్చిదిద్దుతాయి. భవిష్యత్తులో కూడా మరిన్ని నాణ్యమైన సాంకేతిక శిక్షణలను అందిస్తాం" అని అన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి రాజేష్, కార్పొరేట్ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వహీదా పర్వీన్ సివిల్ ఇంజినీరింగ్ ప్రాధాన్యతను, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆధునిక సాఫ్ట్‌వేర్‌ల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమానికి సివిల్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు హాజరయ్యారు. ఏపీఎస్సీడీసీ టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ నర్మద అందించిన సహకారాన్ని మేనేజ్‌మెంట్ ప్రశంసించారు.

# బదిలీ కమిషనర్‌కు ఘన సన్మానం

## -'అనంత' సహకారం మరువలేనిది -కమిషనర్ బాలస్వామి



బదిలీపై వెళుతున్న కమిషనర్ బాలస్వామిని ఘనంగా సన్మానిస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు

**అనంతపురం ఫిబ్రవరి7 ప్రభాతవార్త**

నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాలస్వామి బాధ్యతలు చేపట్టి ఏడాదిగా విధులు నిర్వర్తించి బదిలీపై విజయనగరం కమిషనర్‌గా వెళుతున్న సందర్భంగా ఆయావిభాగాలఅధిపతులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం సాయంత్రం కౌన్సిల్ సమావేశపు హాలులో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది మాట్లాడుతూ ఏడాదిలో ఎవరినీ వ్యక్తిగతంగా చూడకుండా విధుల్లో భాగంగానే అందరినీ కలుపుకెళ్లి అనతి కాలంలో అందరి మన్ననలు పొందారని కమిషనర్‌ను కొనియాడారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఏడాది పనిచేశానంటే నగర పాలకవర్గం, అధికారులు, సిబ్బంది, కార్మికులు, ఉన్నతాధికారులు సహకారం వుండడం వల్లే సాధ్యమైందని ఇది మరువలేనందన్నారు. అలాగే భవిష్యత్‌లో కూడా అధికారులతో సిబ్బంది సమన్వయంతో పనిచేసి వివాదాలు తావివ్వకుండా వ్యవహరించాలని ఆయన సిబ్బందిని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు షాకీర్, చంద్రశేఖర్, రెవెన్యూ అధికారులు లక్ష్మీదేవి, సుజాత, మేనేజర్ ఖయూమ్, సెక్రటరీ సునీత, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ దుర్గాంజలి, సూపరింటెండెంట్లు దేవశంకర్, సాలమ్మతో పాటు ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

## - కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రసాదం స్వీకరణ



శ్రీవారి దర్శనానంతరం కుటుంబ సభ్యులతో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



టీడీపీ అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రసాదం స్వీకరిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

తిరుమల వెంకటేశ్వరస్వామి వారిని శనివారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శించుకున్న అనంతరం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో కుటుంబ సమేతంగా ఆలయ అధికారులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి పలువురు భక్తులను పలుకరించి సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరుమల లడ్డూలో రుచి, అన్నప్రసాదం నాణ్యత, క్షేత్రంలో శుభ్రత మెరుగుపడిందని పలువురు భక్తులు మం త్రి పయ్యావుల కేశవ్ ముందు సంతృప్తి వ్యక్తం చేశారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా 19 నెలల కాలంలో సుమారు 3.60 కోట్లు పంపిణీ చేశాం

## - సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట



లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కదిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలల కాలంలోనే కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.3.60 కోట్లు లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 60 మంది లబ్ధిదారులకు రూ.60 లక్షల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆరోగ్య పరంగా ఇబ్బంది తలెత్తకుండా ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వర్తించనటువంటి, చికిత్సలు చేయించుకున్నటువంటి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు హితోదకంగా సహాయం అందజేస్తున్నామన్నారు. వారంవారం లక్షల రూపాయలు అందజేస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా 19 నెలల కాలంలో రూ.3.60 కోట్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడం చరిత్రలో ఇదొక రికార్డు అన్నారు. గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కదిరి నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే కూడా ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ స్థాయిలో సహాయం చేస్తున్న ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి నాయకులు వాస్తవానికి దగ్గరగా నిర్మాణాత్మకంగా రాజకీయాలు చేయలేనటువంటి పరిస్థితుల్లో వైసిపి నేతలు ఉన్నారన్నారు. కులాల మధ్య, మతాల మధ్య వ్యక్తిగతంగా లేనటువంటి అవాస్తవాలు వక్రీకరించి నింధలు వేసి రాజకీయ లబ్ది పొందాలని వైసిపి నాయకులు ఆరోపించారు. అడుగడుగునా అభివృద్ధికి అడ్డుపడటం తప్పా వారు చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా అవాస్త ఆరోపణలు మానుకోవాలని, తప్పుడు ఆరోపణలు చేస్తే తాట తీస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త**

100 రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతికి సంబంధించి కొంతమంది విద్యార్థుల నోట్స్ లను పరిశీలించారు. కొంతమంది విద్యార్థులను ప్రత్యేకంగా పిలిపించుకొని శనివారం జరుగుతున్న గణిత సబ్జెక్టుపై కొన్ని ప్రాథమిక అంశాల పట్ల వారి అవగాహనను పరిశీలించారు. తరచుగా పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలను తెలుసుకొని , వారినందరినీ ఇకమీదట తప్పనిసరిగా హాజరయ్యేటట్లు చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఎవరైనా అనివార్య కారణాలవల్ల పాఠశాలకు హాజరు కానట్లయితే, వారిని సమీప హాస్టల్లకు అనుసంధానించవలసిందిగా సూచించారు. పదవ తరగతి సంబంధించి ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే లాగా ప్రతి ఉపాధ్యాయుడు, కృషి చేయాలని ఆదేశించారు. ఈ పాఠశాలను కలెక్టర్ దత్తత తీసుకొని ఉన్నందువల్ల, తదుపరి పర్యవేక్షణ నాటికి హాజరు 100 శాతం ఉండాలని, విద్యార్థులందరూ తదుపరి నిర్వహించబోయే పరీక్షలలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థులందరికీ సూచించారు.



10వ తరగతి శిక్షణను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# సీఐను పరామర్శించిన ఎంపీ

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త**

నేరస్థుడు నాగేంద్ర చేతిలో గాయపడి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవిలను శనివారం అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీసులతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవిలు త్వరగా కోలుకొని ప్రజలకు సేవలు అందించాలని కోరుకున్నారు. అంబికా వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

సిఐ ఆంజనేయులును పరామర్శిస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ →



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు మెరుగుపర్చాలి

## - గ్రామీణ వైద్యశాలల నిర్మాణాలకు నిధులు కేటాయించాలి-ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వసతుల కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తక్షణమే అవసరమైన నిధులుమంజూరు చేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకోరారు. అనంతపురం పట్టణంలో వైద్య,ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ కలిసిన ఎమ్మెల్యే, నియోజక వర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిని వివరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల మధ్యలోనే ఆగిపోయిన వైద్యశాల భవన నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మారుమూల గ్రామాల్లో కూడా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, సమస్యలను సానుకూలంగా పరిశీలించి తప్పకుండా అవసరమైన నిధులు మంజూరు చేసి వైద్య సేవలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే , దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**గుంతకల్లు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. సుదీర్ఘ కాల సమస్యలకు కొంత సమయం పడుతుందని ప్రజలు తప్పుగా అర్థం చేసుకోవద్దని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే పట్టణంలోని గులాబ్ షా ఖాదిరి దర్గా 66వ ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో సత్తా చాటిన అన్నా చెల్లెల్లు

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో అన్నా చెల్లెల్లు సత్తా చాటి బంగారు పతాకాలను సాధించారు. చిత్తూరులో ఇటీవల నిర్వహించిన అండర్-17 బాలబాలికల రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు చెందిన రాణి, రాఖీలు సత్తా చాటారు. 83 కెజిల విభాగంలో జగన్నాథం రాఖీ 53 కెజిల విభాగంలో జగన్నాథం రాణిలు బంగారు పతకాలను సాధించి జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు.

ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన జగన్నాథం రాఖీ, జగన్నాథం రాణీలను డిఎస్‌డిఓ మంజుళ, కోచ్ రాఘవేంద్ర తదితరులు అభినందించారు.

# కుటుంబ విలువలు, సమాజం పట్ల బాధ్యతను ప్రసంగాల ద్వారా ప్రజల్లో నాటుతున్న మహానుభావుడు గరికపాటి



సంబంధాలు, త్యాగం, ధర్మం, కర్తవ్యబోధ వంటి అంశాలను హృద్యంగా వివరించారు. కళాతత్వం, కవి సంతోషాలు, వ్యక్తిగత అనుభవా లు, రామాయణ బహుముఖ ప్రస్థానం వంటి అంశాలను ఉదాహరణలతో, హాస్యంతో, భావోద్వేగంతో సమన్వయపరుస్తూ చెప్పిన గరికపాటి ప్రసంగం ప్రేక్షకులలో ఆలోచనాత్మక మార్పును తీసుకువచ్చింది. సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో జీవించాల్సిన అవసరాన్ని ఆయన మాటలు బలంగా నాటాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సాంస్క ృతిక కళాకారులు, భక్తులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొదటిపేజీ తరువాయి...

ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో గరికపాటి నరసింహారావుగారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గరికపాటి నరసింహారావు చేసిన ప్రవచనాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. మన సహస్రనామంలోని తత్వార్థాలను సులభమైన భాషలో వివరించడమే కాక, దశావతార లీలా ద్వారా ధర్మ పరిరక్షణ భావనను విశదీకరించారు. అలాగే రామాయణంను కేవలం ఇతిహాసంగా కాక, జీవన మార్గదర్శకంగా విశ్లేషిస్తూ, మానవ





